సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయాలి : ఏసీ రాంబాబు

సర్వే వివరాలను తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ రాంబాబు

మేళ్లచెర్వు, నవంబర్ 27: కులగణన సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయాలని అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. స్థానిక తాసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించి సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఐకేపీ కేంద్రాన్ని పరిశీలించి ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. అనంతరం గిరిజన సాంఘిక సంక్షేమ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట తాసీల్దార్ జ్యోతి, ఆర్ఐ మోషిన్‌బాబా ఉన్నారు.

చిలుకూరు : మండల పరిధిలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సమగ్ర సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియ కొనసాగుతుంది. మండల వ్యాప్తంగా 14,340 దరఖాస్తులుండగా బుధవారం వరకు 4 వేల దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తయినట్లు నిర్వాహకులు తెలిపారు.

అక్రమ కేసులను ఖండిస్తున్నాం : బీఆర్ఎస్

మఠంపల్లి, నవంబర్ 27 : మండలంలోని పెదవీడు గ్రామంలో మద్దుల నాగరాజు అనే వ్యక్తి ఇంటికెళ్తుండగా మార్గమధ్యంలో కాపుగాసి కొంతమంది వ్యక్తులు కర్రలతో దాడి చేయడం సరికాదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య అన్నారు. గాయపడిన నాగరాజు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే దాడి చేసిన వారిపై కాకుండా దెబ్బలు తిన్న వ్యక్తిపైనే తప్పుడు కేసు పెట్టి ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అమాయక ప్రజలపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మండిపడ్డారు. అధికారం ఉంటే అభివృద్ధి చేయాలి కాని అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. దాడి చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

వివాహిత అదృశ్యం

హుజూర్‌నగర్, నవంబర్ 27 : మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన ఓ వివాహిత తన పిల్లలతో సహా అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన జడ నాగరాజు భార్య అనుష (25), కుమారుడు సందీప్ (6), కుమార్తె మల్లీశ్వరి (4)తో కలిసి ఈ నెల 26వ తేదీన భర్త పొలం పనులకు వెళ్లి ఇంటికి వచ్చి చూడగా ఎటో వెళ్లిపోయారు. సాయంత్రం అయినా తిరిగి రాలేదు. తెలిసినవాళ్లు, బంధువుల ఇంట్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో నాగరాజు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు నాక్లయింట్ అయిన Union Bank, Br. Nereducherla వారి సంజాయిషీ మేరకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ శ్రీ కడమంచి వెంకటయ్య, తండ్రి: వీరయ్య, నివాసం: రామాపురం (V), నేరేడుచర్ల (మం), సూర్యాపేట జిల్లా వారు ఈ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తిని తాకట్టు పెట్టి లోన్ తీసుకొనుటకు సంప్రదించినారు. వారు సదరు ఆస్తిని D.No. 118/2021, SRO - Huzurnagar ద్వారా కొనుగోలు చేసినారు. కాగా, సదరు దస్తావేజుకు లింక్ డాక్యుమెంట్స్‌గా D.No. 172/2020, 5662/2019, 1024/2012గా ఉన్నవి. సదరు డాక్యుమెంట్ SRO - Huzurnagarలో రిజిస్ట్రీ కాబడి ఉన్నవి. కాగా, అట్టి లింక్ డాక్యుమెంట్లలో దస్తావేజు నెం. 1024/2012 (Regd. Sale Deed) యొక్క ఒరిజినల్ ఎక్కడో పడిపోయినదని, సదరు దస్తావేజును ఎక్కడా తనఖా గానీ లేదా తాకట్టు గానీ పెట్టలేదని శ్రీ కడమంచి వెంకటయ్య, తండ్రి: వీరయ్య తెలియజేయుచున్నారు. కావున, సదరు దస్తావేజు నెం. 1024/2012 గురించి గానీ లేదా దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా ఆస్తిని గురించి గానీ ఎవరికైనా ఎట్టి అభ్యంతరాలు గానీ, హక్కులు గానీ ఉన్నచో, నాకు వ్రాతపూర్వకంగా వారం (7) రోజుల లోపల తెలియజేయగలరు. లేనట్లయితే, సదరు ఆస్తి నిర్వివాదమని భావించి, నా క్లయింట్ తన లోన్ విషయంలో ముందుకు సాగిపోవుదురు. గడువు తరువాత వచ్చిన అభ్యంతరాలు స్వీకరించబడవు.

షెడ్యూలు

నల్లగొండ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రీ, హుజూర్‌నగర్ సబ్-రిజిస్ట్రీ పరిధిలోగల నేరేడుచర్ల టౌన్, మున్సిపాలిటీ & మండల పరిధిలో ఉన్న సర్వే నెం. 340, 341/అ, బ్లాక్ నెం. 6, ప్లాట్ నెం. 44 దాఖలా విస్తీర్ణం 64 చ.గ. సదరు ఆస్తికి హద్దులు: ఉత్తరం: 21 అడుగుల బజార్, దక్షిణం: నేరేడుచర్ల నుండి రామాపురం వెళ్లు ఆర్ & బి రోడ్, తూర్పు: ప్లాట్ నెం. 43 స్థలం, పడమర: ప్లాట్ నెం. 45 స్థలం.

ఎస్. రవికుమార్, న్యాయవాది
హుజూర్‌నగర్ పట్టణం & మండలం,
సూర్యాపేట జిల్లా, తెలంగాణ, **9440033014.**

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

నూతనకల్, నవంబర్ 27 : ఫీజు రియింబర్స్‌మెంట్, పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫీజు చెల్లించకపోవడంతో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థులకు కళాశాలల యాజమాన్యలు సర్టిఫికెట్లు ఇవ్వడం పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవానీశంకర్, వేణుగోపాల్, రాజు, సందీప్, వీరు, అబిలాశ్ ఉన్నారు.

PUBLIC NOTICE

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT HYDERABAD

I. A No. 1506 OF 2024
IN
F.A.NO. 676 OF 2024
AGAINST
C.C.NO. 78 OF 2019

Between:
V.S.T Tillers Tractors Ltd ....Petitioner/Appellant
And
Sama Bixam Reddy & others . ...Respondents/Respondents
To,
1. M/s Siri Agro and General Agencies,
D.No. 4-77/A, Kodad Town, And Mandal,
Suryapet District,
Rep by its manager namely S.Subhakar.
2. M. Satya Subhakar, Business,
C/o Siri Agro and General Agencies,
D.No. 4-77/A, Kodad Town & Mandal,
Suryapet District. ...Respondents/Respondents No.2 & 3

Please take notice that, the petitioner above named has filed condonation of delay application in filing the main appeal preferred against the District Consumer Disputes Redressal Commission at Nalgonda Order dated 09.10.2023 passed in C.C.No. 78 of 2019, and the same is coming for your appearance on 07.01.2025 before the Hon"ble State Commission.
Therefore, you are hereby directed to appear before the Hon'ble State Commission either in person or through Advocate on **07.01.2025 at 10.30 a.m.** failing which the matter will be decided in your absence on merits.

BY ORDER OF THE COURT
Ramu & Associates
Advocate
Flat No.203, Domalguda, Hyderabad.
Phone: 040-66626496 Cell: 9849149913
mramuassociates@gmail.com

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

వధువు కావలెను
కోమట్లు లేక బి.సి. అమ్మాయి కావలెను. కోమట్ల అబ్బాయి 36, M.Sc., ప్రైవేట్ లెక్చరర్, వ్యవసాయం, 30 వేలు, ఆస్తి 50 లక్షలు నల్లగొండ సెల్:9121325068.
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | తొలుపునూరి: 9182777638

దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి

సూర్యాపేట రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

నేరేడుచర్ల, నవంబర్ 27 : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను పురస్కరించుకొని ఈనెల 29న హుజూర్‌నగర్‌లో చేపట్టే దీక్షా దివస్ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకులు విజయవంతం చేయాలని పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కేసీఆర్ చేసిన దీక్షతో దేశం కదిలిందని, ఉద్యమంలో నవంబర్ 29వ తేదీ చారిత్రాత్మకమైనదని పేర్కొన్నారు.

తుంగతుర్తి : మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య

నాయకులు, కార్యకర్తలు తరలిరావాలి : శ్రీనివాస్‌రెడ్డి

సూర్యాపేట రూరల్ : ఈనెల 29న జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే దీక్షా దివస్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం పిలుపునిచ్చారు. బుధవారం వారు స్థానికంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. దీక్ష దివస్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 2009 నవంబర్ 29న ప్రాణత్యాగానికి సిద్ధమై ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించి కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని నినదించిన రోజునే దిక్షా దివాస్ కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, దుర్గయ్య, వీరయ్య, రాములు, మాజీ సర్పంచులు యాకూనాయక్, వీరోజీ, పార్టీ పట్టణాధ్యక్షుడు గోపగాని శ్రీను, గోపగాని వెంకన్న, గాజుల సోమయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : నవంబర్ 29న చేపట్టే దీక్ష దీవస్‌ను విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు

పాలకవీడు : సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యువజన నాయకుడు పెరుమాళ్ల సతీశ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే దీక్షా దివస్‌కు పార్టీ కార్యకర్తలు, నాయకులు స్వచ్ఛందంగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యువజన నాయకుడు మహబూబ్ అలీ ఉన్నారు.

కారు ఢీ కొని వ్యక్తి మృతి

- ఇద్దరికి తీవ్ర గాయాలు

శేషగిరిరావు (ఫైల్)

కోదాడ రూరల్, నవంబర్ 27 : మండల పరిధిలోని నల్లబండ గూడెం శివారు చిమిర్యాల క్రాస్ రోడ్డు వద్ద ఎన్‌హెచ్65పై బుధవారం రోడ్డు పక్కన నిల్చున్న వ్యక్తిని కారు ఢీ కొట్టగా ఒకరు మృతి చెంది, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు.. అనంతగిరి మండలం గోండ్రియాల గ్రామానికి చెందిన తాళ్లూరు శేషగిరిరావు(72) చిమిర్యాల క్రాస్ రోడ్డు పక్కన బైకుపై కూర్చుని ఉండగా హైదరాబాద్ నుంచి విజయవాడ వైపునకు టీఎస్ 09జీఏ 2142 నంబర్ గల కారును డ్రైవర్ బొమ్మ అఖిల్ వేగంగా నడుపుతూ వెళ్తున్నాడు. అదే సమయంలో రోడ్డు క్రాస్ చేస్తున్న టీవీఎస్ ఎక్సెల్ వాహనానికి డ్యాష్ ఇచ్చి అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న శేషగిరిరావును కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్రగాయాలై శేషగిరిరావు అక్కడికక్కడే మృతి చెందాడు. టీవీఎస్ ఎక్సెఎల్ వాహనంపై ఉన్న దంపతులు పిల్లుట్ల వెంకటేశ్వర్లు, జయమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. మృతుడి అల్లుడు ఎర్నేని శ్రీమన్నారాయణ ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు జాఫర్

షేక్ జాఫర్

మేళ్లచెర్వు, నవంబర్ 27: జాతీయ పరిశోధన శిక్షణ సంస్థ-న్యూఢిల్లీ, కేంద్ర అణుశక్తి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అస్సాంలోని ఐఐటీ గౌహతిలో నవంబర్ 30 నుంచి డిసెంబర్ 3 వరకు జరుగనున్న ఇండియన్ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు మండల పరిధిలోని కందిబండ జడ్పీహెచ్ఎస్ సైన్స్ ఉపాధ్యాయుడు షేక్. జాఫర్ ఎంపికయ్యారు. సైన్స్ బోధనా నైపుణ్య అభివృద్ధి ఉపాధ్యాయుల కార్యశాల అనే అంశంలో ఆయన పాల్గొననున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎంఈఓ వెంకట్ రెడ్డి, హెచ్ం అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు జాఫర్‌ను అభినందించారు.

మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వద్దు : ఎంపీడీఓ

మద్దిరాల : మామిండ్లమండవలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ సత్య నారాయణరెడ్డి

మద్దిరాల, నవంబర్ 27 : నర్సరీల్లో మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహించొద్దని, వందశాతం పెరిగే విధంగా చూడాలని ఎంపీడీఓ సత్యానారాయణరెడ్డి అన్నారు. మండలంలోని ముకుందాపురం, జి కొత్తపల్లి, మామిండ్లమండవ, చిననెమిల గ్రామాల్లో సంచుల్లో మట్టి నింపే విధానాన్ని బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఓ, కార్యదర్శులు, టీఏ తదితరులున్నారు.

నడిగూడెం : నర్సరీలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ ఇమామ్ అన్నారు. మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో బుధవారం ఆయన నర్సరీని పరిశీలించి మాట్లాడారు. మొక్కలను జాగ్రత్తగా కాపాడాలని సిబ్బందిని సూచించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పోషణ్ ట్రాక్‌లో కొలతలు నమోదు చేయాలి : మంజులత

సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ మంజులత

నూతనకల్, నవంబర్ 27 : పిల్లల బరువు, ఎత్తు కొలతలను పోషణ్ ట్రాక్‌లో నమోదు చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులత అన్నారు. మండలకేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ టీచర్లతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమ్, మమ్ పిల్లలను గుర్తించి సమీప ఆరోగ్య కేంద్రంలో హెల్త్ చెకప్ చేయించాలని సూచించారు. మెనూ ప్రకారం ఫీడింగ్ అందించాలన్నారు.

వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హమీలు నెరవేర్చాలి : నాగయ్య

తానీల్దార్ హరిప్రసాద్‌కు వినతి పత్రం అందిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు పేర్ల నాగయ్య.

తిరుమలగిరి, నవంబర్ 27 : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హమీలను వెంటనే నెరవేర్చాలని సంఘం రాష్ట్ర నాయకుడు పేర్ల నాగయ్య అన్నారు. ఈ మేరకు బుధవారం తానీల్దార్‌కు వినతిపత్రం అందించి మాట్లాడారు. ఎన్నికల్లో గెలువడానికి కాంగ్రెస్ అమలు కాని హామీలిచ్చి ఇప్పుడు విస్మరిస్తుందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గొడ్డలి నర్సయ్య, కందుకూరి కొండయ్య, నలుగురి రమేశ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

కేజీబీవీ ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలి : సైదిరెడ్డి

నిరసన తెలుపుతున్న కేజీబీవీ ఉద్యోగులు

గరిడేపల్లి, నవంబర్ 27 : కేజీబీవీ ఉద్యోగులకు కనీస వేతన స్కేలును ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బాల సైదిరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో మధ్యాహ్న భోజన సమయంలో బుధవారం నిరసన తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు సైదమ్మ, ప్రత్యేకాధికారి ఎల్లావుల శైలజ, మండలాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, జానిమియా తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల , నవంబర్ 27 : మండల పరిధిలోని 132 కేవీ దిర్శించర్ల సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నేరేడుచర్ల, పాలకవీడు మండలాల పరిధిలోని గ్రామాలకు, గరిడేపల్లి మండలం 33కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏఈ పందిరి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బోల్తాపడిన ట్రాక్టర్

ట్రాక్టర్ బోల్తా.. వ్యక్తికి గాయాలు

గరిడేపల్లి, నవంబర్ 27 : మండలంలోని పొనుగోడు గ్రామ శివారులో బుధవారం ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాలు.. పెన్‌పహాడ్ మండలం లింగాల గ్రామానికి చెందిన జూకూరి సైదులు మిర్యాలగూడ రైస్ మిల్లులో వడ్లు దిగుమతి చేసి తిరిగి వస్తుండగా పొనుగోడు పెట్రోల్ బంక్ వద్ద గరిడేపల్లి -సూర్యాపేట రహదారిపై ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ సైదులు తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108 వాహనంలో హుజూర్‌నగర్ ఏరియా దవాఖానకు తరలించారు.

జాతీయస్థాయి క్విజ్‌కు 'తేజ' విద్యార్థులు

కోదాడ రూరల్, నవంబర్ 27 : హైదరాబాద్‌లోని సాలార్జంగ్ మ్యూజియంలో ఇంటాక్ సంస్థ బుధవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో మండల పరిధిలోని తేజ విద్యాలయ విద్యార్థులు నోముల సృజన్‌గుప్తా, ధరావత్ నితీశ్‌రాజ్ జట్టు ప్రథమ స్థానం సాధించారు. విజేతకు తెలంగాణ ఇంటాక్ కన్వీనర్ అనురాధరెడ్డి బహుమతి అందించారు. డిసెంబర్ 21న ఢిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో ఈ విద్యార్థులు రాష్ట్రం నుంచి పాల్గొంటారని ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి తెలిపారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

కోదాడ రూరల్, నవంబర్ 27 : రాజ్యంగ దినోత్సవం సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కర్ల ప్రేమ్‌చంద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి వ్యాసరచన పోటీల్లో విజేతలకు మండల విద్యాధికారి ఎంఏ సలీం షరీఫ్ బుధవారం బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు, ఇన్‌చార్జి హెచ్ఎం డి.మార్కండేయ పాల్గొన్నారు.

నేడు మంచినీటి సరఫరాలో అంతరాయం

సూర్యాపేటటౌన్ : పట్టణానికి నీటి సరఫరా చేసే మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు ఇమాంపేట వద్ద మరమ్మతుల దృష్ట్యా గురువారం పట్టణంలో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాల్సిందిగా కోరారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

బండపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో గన్నీ బస్తా కోడ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

కోదాడ రూరల్, నవంబర్ 27 : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. పట్టణ పరిధిలోని బండపాలెం, నల్లబండగూడెం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. అనంతరం ధాన్యం నిల్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో లాగా స్లిప్ పద్ధతితో కాకుండా కేంద్రానికి ఇచ్చిన కోడ్ ఆధారంగా త్వరగా లోడ్ చేసేందుకు స్థానిక అధికారులు చొరవ చూపాలని సూచించారు. అనంతరం కోడ్ వేసిన బస్తాలను ఆయన పరిశీలించారు. వీరి వెంట ఆర్డీఓ సీహెచ్ సూర్యనారాయణ, తాసీల్దార్ వాజీద్‌అలీ, ఎంపీడీఓ రామ్‌చందర్‌రావు, ఎంపీఓ పాండురగన్న యాదవ్, ఏఓ రజిని, ఏఈ పద్మజ, సీఈఓ జయకృష్ణ, ఇన్‌చార్జి ఉమ, రైతులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి : డీఎంహెచ్ఓ

రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

మేళ్లచెర్వు, నవంబర్ 27 : వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. స్థానిక పీహెచ్‌సీని బుధవారం ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్, ప్రోగ్రాం ఆఫీసర్ నాజియా, వైద్యాధికారిణి సీతామహాలక్ష్మి ఉన్నారు.

జడ్పీహెచ్ఎస్‌లో డీఈఓ సందర్శన

రికార్డులను పరిశీలిస్తున్న డీఈఓ అశోక్

అర్వపల్లి, నవంబర్ 27 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌ను బుధవారం డీఈఓ కె.అశోక్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు అదనపు తరగతులకు హాజరు కావాలని సూచించారు. రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించి పాఠశాల పీడీ పి.మల్లేశ్‌ను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్క నాటారు. ఆయన వెంట ఇన్‌చార్జి హెచ్ఎం వి. శ్రీదేవి, ఉపాధ్యాయులు మధుకర్, విమల, ప్రసన్న, రమేశ్, శ్రీరాములు, స్వర్ణలత, నాగన్న, వీరన్న, అంజలి, ప్రశాంతి పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

- జిల్లా సివిల్ సప్లయ్ అధికారి రాజేశ్వర్‌రావు

హాస్టల్‌ను పరిశీలిస్తున్న జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్‌రావు

నేరేడుచర్ల, నవంబర్ 27 : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని జిల్లా సివిల్ సప్లయ్ అధికారి రాజేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని బీసీ వసతి గృహాన్ని బుధవారం రాత్రి ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహంలోని వంట గది, సరుకులను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేయాలి

- రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్వేతాఐలమ్మ

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్వేత ఐలమ్మ

మఠంపల్లి, నవంబర్ 27 : రజాకార్ల, పెత్తందారి, భూస్వామ్య వ్యవస్థపై పోరాటం చేసిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేయాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్వేత ఐలమ్మ అన్నారు. మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసంహస్వామి దేవస్థాన సన్నిధిలో బుధవారం మట్టపల్లి రజక కులస్తుల కార్తిక భోజనాల కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిఆ హాజరై మాట్లాడారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. రిటైర్డ్ ఎంవీఐ ఇన్స్‌పెక్టర్ రాచకొండ బాబు, పిల్లుట్ల శ్రీనివాస్, మట్టపల్లి రజక సత్రం కమిటీ సభ్యులు పిల్లుట్ల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి రేపాకుల కోటయ్య, కోశాధిక